అంధుల ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ వెంకట్రావ్

అంధులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- **సూర్యాపేట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావ్**

సూర్యాపేట, మే 7 : అంధులు ఓటు హక్కును వినియోగించుకోవాలని, అందుకు వారికి అవగాహన కల్పించాలని సూర్యాపేట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన అంధుల ఓటు హక్కు అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో అంధులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వారి కోసం వీల్‌చైర్లు, ర్యాంప్ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మిషన్‌పై బ్రెయిలీ లిపి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,193 మంది అంధులు ఉన్నారని, వారంతా ఓటు వేసే విధంగా అధికారులు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వి.వెంకటరమణ, బ్రెయిలీ లిపి ట్రైనర్ శ్రీనివాస్, సీడీపీఓ కిరణ్మయి, శ్రీవాణి, పాయిగీత, పారిజాత, రూప, హేమ, అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

మౌలిక వసతులు పక్కాగా ఉండాలి

ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు పక్కాగా ఉండాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి సెక్టార్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై సమీక్షించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, విద్యుత్, లైటింగ్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు, మెడికల్ శిబిరాలు, తాగునీటి సదుపాయాలు తప్పక ఉండాలన్నారు. ఓటరును చైతన్యం చేయడానికి బుధవారం ఉదయం 8గంటలకు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించే బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలు, ఇంజినీరింగ్ అధికారులు, స్పెసల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రియాంక, మిషన్ భగీరథ ఎస్సీ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నాయని, అధికారులు వచ్చే 15 రోజులు జాగ్రత్తగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ప్రత్యేకాధికారులు వారికి కేటాయించిన వార్డుల్లో ప్రజల అభిప్రాయాలను స్వీకరించి నివేదిక అందించాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ అప్పారావు, ఆర్డీఓలు వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు, మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాస్‌రావు, కరుణాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

వాతావరణ మార్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **అసంక్రమిత వ్యాధుల నివారణ జిల్లా అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**

చిలుకూరు, మే7: వాతావరణంలో వచ్చే మార్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. మంగళవారం చిలుకూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 30 సంవత్సరాలు దాటిన మహిళలు సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని, ఈ విషయమై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. డాక్టర్లు ప్రియాంక, లక్ష్మి, దీక్ష, జోస్న, సావిత్రి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో మతోన్మాదంపై ఉద్యమించాలి

- **పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్‌కుమార్**

నేరేడుచర్లలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నేరేడుచర్ల, మే 7 : మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజును స్ఫూర్తిగా తీసుకొని యువత మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా నేరేడుచర్లలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ విద్వేషపూరిత, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక శక్తులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పీవైఎల్ జిల్లా నాయకుడు వాస కర్ణాకర్, ఐఎఫ్‌టీయూ నాయకుడు పిడమర్తి లింగన్న, పీఓడబ్ల్యూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు చందనబోయిన లక్ష్మి, వేమునూరి పావని, కోశాధికారి శ్యామల, ఉపాధ్యక్షులు బైరం నాగమ్మ, వేణు పాల్గొన్నారు.

వడదెబ్బ తగులకుండా జాగ్రత్త వహించాలి

- **డీఎంహెచ్‌ఓ కోటాచలం**

గరిడేపల్లి పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

గరిడేపల్లి, మే 7 : ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వడదెబ్బ తగుల కుండా ప్రజలు జాగ్రత్త వహించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం సూచించారు. గరిడేపల్లి పీహెచ్‌సీని మంగళవారం ఆయన సందర్శించారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం దవాఖాన ఆవరణలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వడదెబ్బ, దాని లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి నరేశ్, జిల్లా మాస్ మీడియా అధికారి ఎ.అంజయ్యగౌడ్, సీహెచ్‌ఓ నరసింహ, పీహెచ్‌ఎన్ ప్రమీల, సూపర్‌వైజర్లు అంజయ్యగౌడ్, సోములమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : డీఆర్‌డీఓ

నాగారం, మే 7 : ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు సూచించారు. మంగళవారం నాగారం మండలంలోని ఫణిగిరి, మామిడిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతుల ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం తూకాలను వేగవంతం చేసి, కాంటా వేసి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ఆయన వెంట డీపీఎం లక్ష్మీనారాయణ, ఏపీఎం తరాల శోభారాణి, సీసీ రామయ్య, ఐకేపీ నిర్వాహకులు ఉన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు రాబర్ట్ సింగ్ క్షత్రిమయం

తుంగతుర్తి, మే 7 : తుంగతుర్తి మండల కేంద్రంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాబర్ట్‌సింగ్ క్షత్రిమయం మంగళవారం పరిశీలిచారు. తుంగతుర్తిలోని ఈవీఎం స్ట్రాంగ్ రూంను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ బీఎస్.లత, ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ రవి, తాసీల్దార్ రమణారెడ్డి , బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

రామారంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ భిక్షం

జి.తిర్మగిరిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జడ్పీటీసీ సంజీవ్‌నాయక్

మఠంపల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

- **ఎంపీపీ రవీందర్‌రెడ్డి**

సూర్యాపేట రూరల్, మే 7 : పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని రామారం గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బొల్లం నాగరాజు, మల్లేశ్, అనంతరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

చివ్వెంల : బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ జడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని జీ.తిరుమలగిరిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలని, కారు గుర్తుకు ఓటు వేసి కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కంచర్ల గోవింద్‌రెడ్డి, భూక్యా నాగునాయక్, ఉప్పుల శ్రీశైలం, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, వెంకన్న, శ్రీను, సైదులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

మఠంపల్లి : బీఆర్‌ఎస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అన్నారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా మంగళవారం మఠంపల్లి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పిండిప్రోలు రామచంద్రయ్య, ఆరాల నాగరాజు, గాయం రామాంజిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

నేరేడుచర్ల : బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. గత పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ చందమళ్ల జయబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మాజీ జడ్పీటీసీ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, నాయకులు పిచ్చిరెడ్డి, సుదర్శన్, శ్రీను, అంజయ్య, రాములు, రాము, వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పేదలకు న్యాయం

గరిడేపల్లి : బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలోని నిరుపేదలకు న్యాయం జరుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. మండలంలోని కీతవారిగూడెం, రాయినిగూడెం, మంగాపురం, కట్టవారిగూడెం, కాచవారిగూడెం గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, మాజీ సర్పంచులు కీత జ్యోతీరామారావు, త్రిపురం సీతారాంరెడ్డి, సంకబుడ్డి నర్సయ్య, వెంకటేశ్వర్లు, నాయకులు అంజి, బెక్కం విజయ్, నాగరాజు, రాంబాబు, రవి నారాయణ, నరేశ్ పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్

- **మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి**

హుజూర్‌నగర్, మే7 : కరెంటు కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని 17, 22 వార్డుల్లో బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో దొంగ హామీలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు , బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లకొండ అమర్, నాయకులు నగేశ్ రాథోడ్ , ములకలపల్లి రాంబాబు, అం జి, ము స్తఫా, రామకృష్ణ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కంచర్ల రమాదేవి

హుజూర్‌నగర్‌రూరల్ : జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గోపాలపురంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజారావు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ హుస్సేన్‌మియా, సుందరయ్య, వెంకటరాములు, రాంబాబు, కోటయ్య, నాగసైదులు, వీరబాబు, మౌలాలి, నాగులు, అక్బర్ పాల్గొన్నారు.

పాలకవీడు : బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అలింగాపురం, రాఘవాపురం, గుండ్లపహాడ్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తాటికొండ వెంకటరెడ్డి, పసులేటి సైదులు, కొత్తా చినవీరారెడ్డి, మందనాగయ్య, రామారావు, సైదిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

తుంగతుర్తి : మండలంలోని బండ రామారం, సూర్యతండా, మంచతండా, దేవునిగుట్టతండా, రామన్నగూడెం తండా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, వైస్ ఎంపీపీ మట్టిపల్లి శ్రీశైలం, నాయకులు పూర్ణనాయక్, తునికి లక్ష్మి, యాకూ నాయక్, గాజుల యాదగిరి, కడారి దాసు, గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న, గుడిపాటి వీరయ్య, రాములు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో ప్రచారం

అర్వపల్లి : బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ మండల కార్యదర్శి జీడీ సుందర్ ఆధ్వర్యంలో మంగళవారం తిమ్మాపురం ఎస్సీ కాలనీల ఇటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీసెల్ గ్రామశాఖ అధ్యక్షుడు జీడి లక్ష్మణ్, మహేశ్, నర్సయ్య, లాలయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని రెండో వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గరిడేపల్లి : కీతవారిగూడెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పాలకవీడు : అలింగాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : స్థానికులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

క్యామ మల్లేశ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం

మద్దిరాల,మే 7 : బీఆర్‌ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ మండలాధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్ ఆధ్వర్యంలో మంగళవారం గుమ్మడవెల్లి, కుంటపల్లి, చిననేమిల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల వల్లే రాష్ట్రంలో కరువు వచ్చిందన్నారు. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్ పాలనను కోరుకునేవారు పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, ఎంపీటీసీ సుంచు అవిలయ్య, నాయకులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, రావుల వెంకన్న, సూరారపు రాజు, మలికంటి రమేశ్, తిర్మల్‌రావు, తోట మురళి, సోమేశ్వర్‌రావు, సైదులు పాల్గొన్నారు.

చిల్పకుంట్ల గ్రామంలో ప్రచారం

నూతనకల్ : బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చిల్పకుంట్ల, వెంకేపల్లి గ్రామాల్లో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందుకే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గాడ్డుల రజితాలింగరాజు, నాయకులు బత్తుల సాయిల్‌గౌడ్, చూడి లింగారెడ్డి, నర్సింగ్‌నాయక్, బిక్కి బుచ్చయ్య, కొంపెల్లి రాంరెడ్డి, బత్తుల విజయ్‌కుమార్, బత్తుల విద్యాసాగర్, మహేశ్వరం మల్లిఖార్జున్, పులుసు లింగమల్లయ్య, పులుసు వెంకన్న పాల్గొన్నారు.

మద్దిరాల : గుమ్మడవెల్లి గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఉపాధి కూలీలను అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రజాక్, నాయకులు

నాగారం : భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని డి.కొత్తపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, పార్టీ ప్రధాన కార్యదర్శి కేశగాని అంజయ్య, యారాల రామిరెడ్డి, అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, నాయకులు కూరం వెంకన్న, ఈదుల కిరణ్, మాజీ సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, అశోక్, ప్రశాత్, మహేందర్ పాల్గొన్నారు.

నూతనకల్ : బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ చిల్పకుంట్ల గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నాగారం : డి.కొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తాష్కంట్, తజికిస్తాన్ యూనివర్సిటీలతో వికాస్ ఫార్మసీ కాలేజీ ఒప్పందం

తాష్కంట్ యూనివర్సిటీ వీసీతో వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ రామదాస్

సూర్యాపేట రూరల్, మే 7 : ఉజ్బెకిస్తాన్ దేశంలోని తాష్కంట్, తజికిస్తాన్ యూనివర్సిటీలతో సూర్యాపేటలోని వికాస్ కాలేజీ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ యాజమాన్యం ఎంఓయూ ఒప్పందం కుదుర్చుకున్నది. తాష్కంట్ యూనివర్సిటీలో మంగళవారం ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సుకు వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ డాక్టర్ కె. రామదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తాష్కంట్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అబ్దుల్ ఒమారఫ్, తజికిస్తాన్ యూనివర్సిటీ వీసీ అల్మాస్ షాయియాన్‌తో వేరు వేరుగా ఎంఓయూ ఒప్పందాలపై సంతకాలు చేశారు. దీని ప్రకారం వికాస్ కాలేజీలో చదువుతున్న బీ, డీ ఫార్మసీ ఫైనలియర్ విద్యార్థులు మూడు నెలల పాటు తాష్కంట్, తజికిస్తాన్ యూనివర్సిటీల్లో విద్యనభ్యసిస్తారు. అలాగే సదరు రెండు యూనివర్సిటీల విద్యార్థులు మూడు నెలల పాటు వికాస్ ఫార్మసీ కళాశాలలో తరగతులకు హాజరవుతారని రామదాస్ తెలిపారు.

భూసార పరీక్షపై అవగాహన

పెన్‌పహాడ్, మే 7 : ప్రతి రైతు తప్పకుండా భూసార పరీక్ష చేసుకోవాలని కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ సూచించారు. పెన్‌పహాడ్ మండలంలోని నూర్జహాన్‌పేట తండా గ్రామంలో మంగళవారం భూసార పరీక్షలు, మట్టి నమూనా సేకరణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ విధానంపై అనుమానాలుంటే సెల్ నంబర్ 78930989055ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మునగాలలో గాలివాన

మునగాల, మే 7 : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. గాలుల ధాటికి చెట్ల కొమ్మలు విరిగిపడడంతో విద్యుత్ సరఫరాకు సుమారు 5 గంటలు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి ఎడ, ఉక్కపోతతో ఇబ్బంది పడ్డ ప్రజలు వాతావరణం చల్లబడడంతో ఉపశమనం పొందారు.

నల్లబెల్లం, నాటుసారా స్వాధీనం

హుజూర్‌నగర్, మే7 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం దొనబండ తండా, మేళ్లచెరువు మండలం వెల్లటూరు కాలనీ, సాధు తండాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. 21 లీటర్ల నాటు సారా, 50 కిలోల నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. 3 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి నలుగురి పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. దాంతో పాటు వివిధ కేసుల్లో ఉన్న 22 మందిని తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. దాడుల్లో ఎస్‌ఐలు జగన్ మోహన్‌రెడ్డి, దివ్య, వెన్నెల, గోవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

కొమరబండలో కార్డన్ సెర్చ్

పజలకు సూచనలిస్తున్న సీఐ రజితారెడ్డి

కోదాడ రూరల్, మే7: పట్టణ పరిధిలోని కొమరబండలో మంగళవారం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ రజితారెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కల్పించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐదుగురు ఎస్‌ఐలు, 25 మంది పోలీసులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఎస్‌ఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను సీజ్ చేశారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

కొత్త చిలుకూరులోని బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

చిలుకూరు, మే7 : మండల కేంద్రంలోని కొత్త చిలుకూరులో బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.